# Consumer Club Activities 2016-17

## 1. Awareness Program on Weights & Measures 20.07.16

An awareness program on weights and measures was arranged in association with the Dept. of Legal Metrology, Govt. of Andhra Pradesh for the benefit of students. Department officials Sri Venkatrao, Additional Director and others visited the college and explained about weights and measures usage in the market.









## తూనికలు, కొలతలపై సదస్సు

భీమవరం ఎడ్యుకేషన్ : ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం తూనికలు, కొలతలు అనే అంశంపై కన్సూమర్ క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విచ్చేసిన లీగల్ మెటలర్జీ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఎం వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులకు తూనికలపై అవగాహన కల్పించి, పలు అంశాలపై విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఎంఏ అన్సారీ, కార్యదర్శి కరుణాకరరావు, పాఠశాల ప్రిన్సిపాల్ సనత్‌కుమార్, భీమవరం లీగల్ మెటలర్జీ ఇన్‌స్పెక్టర్ వీవీ నాగరాజారావు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 21 July 2016
epaper.andhrajyothy.com/c/11890648

## తూనికలు-కొలతలపై అవగాహన

భీమవరం టౌన్: ప్రతి వస్తువు కొనుగోలు చేసే ముందు తూకం తప్పనిసరిగా చూసుకోవాలని తూనికలు శాఖ విభాగం అసిస్టెంట్ కమిషనర్ ఎం.వెంకట్రావు అన్నారు. స్థానిక ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జె.సనత్‌కుమార్ అధ్యక్షతన బుధవారం 'తూనికలు-కొలతలు' అంశంపై వినియోగదారుల క్లబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. వినియోగదారుల హక్కులు, మోసం జరిగితే నష్టపరిహారం పొందే మార్గాలపై అవగాహన కల్పించారు. వినియోగదారుల సంఘ అధ్యక్షుడు ఎంఏ అన్సారీ, కార్యదర్శి వి.కరుణాకరరావు, భీమవరం తూనికలు కొలతల ఇన్‌స్పెక్టర్ వీవీ నాగరాజారావు పాల్గొన్నారు.

సాక్షి Thu, 21 July 2016
epaper.sakshi.com/c/11890576

**2. Marketing Awareness Program 14.09.17**

An awareness program on marketing was organized by the Consumer Club and attended by BSNL officials who explained various offers and plans of BSNL and marketing management. The program was chaired by Dr. J. Sanathkumar, Principal of the College.








**3. Awareness on Cashless Transactions 25.11.16**

An awareness program on cashless transactions was arranged by the Consumer Club. The resource person is Sri G. Arunkumar, Principal (FAC), Sri VV Giri Govt. Degree College, Dumpagadapa, W.G.Dt. while the meeting was chaired by Dr. J. Sanathkumar, Principal of the College and attended by the staff and students.








## మొబైల్ బ్యాంకింగ్‌పై అవగాహన కార్యక్రమం

భీమవరం: స్థానిక ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొబైల్ బ్యాంకింగ్‌పై అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆకివీడు మండలం దుంపగడప ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ విద్యార్థులకు నెట్ బ్యాంకింగ్, మొబైల్ ద్వారా చెల్లింపులు, ఎస్ఎంఎస్ ద్వారా అంతర్జాలంలో చెల్లింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.సనత్‌కుమార్ మాట్లాడుతూ పెద్దనోట్లు రద్దైన కారణంగా నగదు లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఎలక్ట్రానిక్ చెల్లింపులపై విద్యార్థులు అవగాహన పొందడంతో పాటు ప్రజలకు వివరించాలని సూచించారు.

సాక్షి Sat, 26 November 2016
epaper.sakshi.com//c/1

## మొబైల్ బ్యాంకింగ్‌పై అవగాహన

భీమవరం ఎడ్యుకేషన్ : రాష్ట్రప్రభుత్వం ఆదేశాల ననుసరించి ఆర్‌ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం మొబైల్ బ్యాంకింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షత వహించిన ప్రిన్సిపాల్ సనత్‌కుమార్ మాట్లాడుతు నగదు లభ్యత తక్కువగా ఉన్న నేటి పరిస్థితుల్లో నగదు రహిత చెల్లింపులపై విద్యార్థులు అవగాహన తెచ్చుకుని, గ్రామస్థులకు వివరించాలని ఉద్బోధించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన దుంపగడప ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ్‌కుమార్ నెట్ బ్యాకింగ్, మొబైల్ ద్వారా చెల్లింపులు, ఎస్సెమ్మెస్ ద్వారా అంతర్జాలం అవసరం లేని చెల్లింపులు, స్టేట్‌బ్యాంకు బడ్డీ లాంటి ఈవాలెట్స్ ద్వారా చెల్లింపులపై విద్యార్థులకు, సచిత్ర ప్రదర్శనతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు మల్లీశ్వరి, రవి, సుబ్రమణ్యం, అక్కిరాజు, స్వరూప, ఇందిర పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 26 November 2016
epaper.andhrajyothy.com//c/14920114